

### విద్యా విశ్లేషణ మరియు వైద్య విశ్లేషణ ఒకటేనా?

కాదు. విద్యా విశ్లేషణ అనునది ప్రత్యేకమైన విద్యాసేవలను పొందుటకు గల అర్హతను గుర్తించుటకు ఉపయోగపడుతుంది. వైద్య విశ్లేషణ అనునది లక్షణములను బట్టి రోగమును గుర్తించుటకు ఉపయోగపడుతుంది.

### వైద్య నిర్ధారణ విద్యా విశ్లేషణ లో భాగము కాగలదా?

అవును, కాగలదు. ప్రత్యేకమైన విద్యాసేవలను గురించి విశ్లేషణ చేసేముందు వైద్య నిర్ధారణ చేయనక్కరలేదు. కాని, ఒక విద్యార్థికి వైద్య నిర్ధారణ జరిగియుండినప్పటికీ, ఇతర విశ్లేషణలను పాఠశాల పునఃపరిశీలన చేయాలి. పునఃపరిశీలన చేయుటవలన ఇతర విశ్లేషణలలో వ్రాయబడిన సమాచారము మరియు పాఠశాల వాతావరణము మరియు/లేక సహజ వాతావరణములో గమనించిన విషయము ఒకే విధముగా వున్నదా అని గుర్తించగలరు. అప్పుడు, ఆటిజం కొరకు రూపించబడిన విద్యా అర్హత ప్రమాణములను ఒక విద్యార్థి ప్రదర్శిస్తున్నాడా లేదా అనే విషయాన్ని గుర్తించటానికి సేకరించిన విషయమంతటినీ బృందము ఉపయోగించాలి. ఒక విద్యార్థి అభ్యాసాన్ని వైకల్యము ప్రభావితం చేస్తుందనే విషయాన్నిగుర్తుంచుకోవడం  ఆటిజం విద్యా వర్గీకరణలో ప్రాముఖ్యం.

### విద్యా ఫలితములు మరియు వైద్య ఫలితములు వ్యత్యాసంగా ఉండగలవా?

అవును. ఉపయోగించిన వివిధ ప్రమాణముల ఆధారముగా, ఒక విద్యార్థి ASDతో నిర్ధారించబడినప్పటికీ, ఆటిజం వర్గీకరణలోని ప్రత్యేక విద్యా సేవలను పొందలేకపోవచ్చును. అదే విధంగా, ఒక విద్యార్థి ఆటిజం వర్గీకరణలోని ప్రత్యేక విద్యా సేవలను పొందుచున్నప్పటికీ, వైద్యపరంగా నిర్ధారణ పొందకపోవచ్చును.

### వైద్యులు IEP లేక ప్రత్యేక విద్యను సూచించగలరా?

లేదు. IEP బృందము అనగా, తల్లిదండ్రులు, విద్యార్థి, అర్హులైన పాఠశాల నిపుణులు, ఒక విద్యార్థి ప్రత్యేక విద్యా సేవలను పొందుటకు అర్హుడా లేదా అనే విషయాన్ని మరియు విద్యార్థియొక్క విద్యాపరమైన నిర్దిష్ట అవసరములను

Delaware Department of Education

University of Delaware | Center for Disabilities Studies

**అదనపు సమాచారము కొరకు:**

**డెలావేర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్**

www.doe.k12.de.us

**ఆటిజం డెలావేర్**

www.delautism.org

**ఆటిజం స్పీక్స్**

www.autismspeaks.org

**సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ఎండ్ ప్రివెన్షన్**



# విద్య అర్హత అవగాహన మరియు ఆటిజం యొక్క వైద్య నిర్ధారణ

## డెలావేర్ తల్లిదండ్రులు మరియు సిద్ధపరిచేవారు తెలుసుకొనవలసిన విషయములు



## మీరు తెలుసుకొనవలసిన విషయములు

ఆటిజం యొక్క విద్యావర్గీకరణ మరియు వైద్య నిర్ధారణ మధ్య వున్న వ్యత్యాసములు మరియు పోలికలు అర్థము చేసుకొనుట ముఖ్యమైనది. ఒక విద్యార్థి అభ్యాసాన్ని వైకల్యము ప్రభావితం చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవడం ఆటిజం విద్యా వర్గీకరణలో ప్రాముఖ్యం. ఇదే ఆటిజం యొక్క విద్యావర్గీకరణ మరియు వైద్య నిర్ధారణ మధ్య వున్న ప్రధాన భేదమైయున్నది. కాబట్టి, ఒక విద్యార్థి ఆటిజంతో నిర్ధారించబడినప్పటికీ, ఆటిజం వర్గీకరణలోని ప్రత్యేక విద్యా సేవలను పొందలేకపోవచ్చును.

### పదములు అర్థంచేసుకొనుట

వికలాంగుల విద్య చట్టం (IDEA) 34 CFR §300.8 మరియు డెలావేర్ అడ్మినిస్ట్రేటివ్ కోడ్ 14 DE అడ్మిన్ కోడ్ § 925.6.6 ప్రకారం ఒక వైకల్యం "పిల్లల విద్య ప్రదర్శనను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందా" అని నిర్ణయించడానికి పాఠశాలలు **విద్యా అర్హత** అనే పదాన్ని ఉపయోగిస్తాయి. అర్హత 13 విద్యావర్గీకరణలలో నిర్ణయించబడుతుంది, వాటిలో ఒకటి ఆటిజం.

వైద్యులు మరియు ఆరోగ్య సంరక్షణ అందించేవారు **వైద్యపరంగా రోగ నిర్ధారణ** అనే పదాన్ని ఏ పరిస్థితి ఒక వ్యక్తి యొక్క లక్షణాలు మరియు సంకేతాలను వివరిస్తుందో అనే విషయాన్ని గుర్తించే ప్రక్రియను వివరించడానికి ఉపయోగిస్తారు.

**విద్యా అర్హత మరియు వైద్య పరంగా రోగ నిర్ధారణ మధ్య వున్న ప్రాథమిక వ్యత్యాసం విద్యార్థి అభ్యాసంపై ప్రభావం.**

## విద్యా నిర్వచనం: విద్యా అర్హత మరియు వర్గీకరణ

ఒక పిల్లవాడు ఆటిజం యొక్క విద్యా వర్గీకరణకు అవసరమైన అర్హత ప్రమాణాలు కలిగియున్నాడో లేదో చూచుటకు గాను, ఒక పాఠశాల ఆధారిత బృందం ద్వారా ప్రభుత్వ పాఠశాల వాతవరణంలో ఒక విశ్లేషణ నిర్వహించబడుతుంది. ఆ బృందములో తల్లిదండ్రులు, గురువు, పాఠశాల మనస్తత్వవేత్త, వాక్చికిత్సకుడు మరియు ఇతరులు కలిగి ఉండవచ్చు. పాఠశాల ఆధారిత బృందం IDEA మరియు డెలావేర్ అడ్మినిస్ట్రేటివ్ కోడ్‌లో వివరించిన ప్రమాణాలను ఉపయోగించి, ఆటిజం వర్గీకరణలో ఒక విద్యార్థి ప్రత్యేక విద్యా సేవలకు అర్హుడా లేదా అనే విషయాన్ని నిర్ణయిస్తారు. ఆటిజం యొక్క విద్యా వర్గీకరణకు సంబంధించిన ప్రమాణాలు చాలా నిర్దిష్టమైనవి.

ఈ క్రింది ప్రమాణాలు అవసరం:

- సామాజిక ప్రతిస్పందనలో గణనీయమైన వైకల్యం
- సంభాషణలో వైకల్యము మరియు/లేక
- ప్రవర్తన యొక్క పునరావృత నమూనాలు

ఒక విద్యార్థి ప్రత్యేక విద్యా సేవలకు అర్హతను పొందాలంటే, వైకల్యం **విద్యార్థి అభ్యాసంపై ప్రభావం** చూపాలి.

### మీరు ప్రత్యేక విద్యా సేవలను స్వీకరించడానికి మీకు ఆటిజం యొక్క వర్గీకరణ అవసరమా?

ఆటిజం యొక్క వర్గీకరణలో లేదా ఏదైనా వేరే వైకల్యం వర్గీకరణలో ఒక విద్యార్థి అర్హుడా లేదా అనే దానితో సంబంధం లేకుండా, ఆ విద్యార్థికి ఏ విధమైన సేవలు మరియు మద్దతు అవసరమమో, ఆ విద్యార్థి యొక్క అవసరతలు నిర్ణయిస్తాయి.

కొన్నిసార్లు, ప్రత్యేక విద్యా సేవలకు అర్హులు కాని విద్యార్థులు, 504 పథకంలో వసతి పొందేందుకు అర్హత పొందవచ్చును.

## వైద్య నిర్వచనం: నిర్ధారణ

ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ASD)ను నిర్ధారించడానికి వైద్య పరీక్షలు లేవు. అయితే, కొన్ని లక్షణాల కారణాలను నిర్ధారించడానికి కొన్ని వైద్య పరీక్షలు ఉపయోగించవచ్చు.

ఒక వైద్య సదుపాయం అందించేవాడు లేదా మనస్తత్వవేత్తలు, న్యూరాలజిస్టులు, మానసిక రోగ వైద్యులు మరియు / లేదా ASDను నిర్ధారణ చేయడంలో అనుభవం కలిగిన అభివృద్ధి చెందిన పిల్లల వైద్యులతో కూడిన ఒక నిపుణుల బృందం ద్వారా వైద్య పరీక్షను పూర్తి చేయవచ్చు.

డయాగ్నొస్టిక్ అండ్ స్టాటిస్టికల్ మాన్యువల్ ఫిఫ్త్ ఎడిషన్ (DSM-V) ASD నిర్ధారణకు అవసరమైన నిర్దిష్ట ప్రమాణాలను అందిస్తుంది:

- బహు సందర్భాలలో సామాజిక సంభాషణ మరియు సాంఘిక ప్రతిస్పందనలో నిరంతర లోపాలు
- ప్రవర్తన, అభిరుచులు, లేదా చర్యలలో పరిమితమైన, పునరావృతమైన నమూనాలు
- లక్షణాలు ప్రారంభ అభివృద్ధి కాలంలో ఉండాలి
- లక్షణాలు సాంఘిక, వృత్తిపరమైన లేదా ప్రస్తుత కార్యనిర్వహణ యొక్క ఇతర ముఖ్యమైన విభాగాలలో వైద్యపరంగా గణనీయమైన వైకల్యమును కలిగిస్తాయి
- ఈ ఆటంకాలు మేధో వైకల్యం ద్వారా లేదా ప్రపంచ అభివృద్ధిలో ఆలస్యం ద్వారా బాగా వివరించబడవు

### ASD నిర్ధారణ మీకు ఎందుకు అవసరం?

వైద్య నిర్ధారణ అనేది సంకేతాలు మరియు లక్షణాల ఆధారంగా ఇతర వైద్య పరిస్థితులను ఖండించుటకు, అదే విధంగా వైద్యపరమైన లాభాలను చేకూర్చే జోక్యాలను సిఫార్సు చేయడంలో వైద్య నిపుణులకు సహాయం చేయుటకు, మరియు బీమా పరిధిలో ఉన్న సేవలను పొందుటకు మీ బిడ్డకు అర్హత కలిగించుటకు ఉపయోగపడుతుంది.

### విద్యా అర్హత మరియు వైద్యపరంగా రోగ నిర్ధారణ మధ్య పోలిక

| | ఆటిజం యొక్క వర్గీకరణ కింద విద్యా అర్హతలు | ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ వైద్య పరంగా రోగ నిర్ధారణ |
|---|---|---|
| ఏ వాతావరణంలో నిర్ణయం చేయబడింది? | ప్రజా పాఠశాల వాతావరణం | వైద్యుని కార్యాలయం లేదా క్లినిక్ వంటి ప్రైవేటు అమరిక |
| ఎవరు నిర్ణయిస్తారు? | తల్లిదండ్రులు, గురువు, పాఠశాల మనస్తత్వవేత్త, వాక్చికిత్సకుడు, మొదలగు వారితో కూడిన పాఠశాల ఆధారిత బృందం. | మనస్తత్వవేత్త, న్యూరాలజిస్ట్, మానసిక రోగ వైద్యుడు, శిశువికాస వైద్యుడు, మొదలగు వైద్య నిపుణుడు/లు |
| ప్రమాణం ఎక్కడ కనుగొనబడింది? | సమాఖ్య మరియు రాష్ట్ర చట్టం ఆధారంగా (IDEA మరియు DE అడ్మినిస్ట్రేటివ్ కోడ్) | DSM-V |
| ఏ ఉపకరణాలు ఉపయోగించబడుతున్నాయి? | ఉపయోగించిన ఉపకరణాలు ఏవనగా ఇంటర్వ్యూలు, పరిశీలనలు, పిల్లలతో ప్రత్యక్ష పరస్పర చర్యలు, మరియు / లేదా ప్రామాణిక నియమావళి ప్రస్తావించిన లెక్కింపులు మరియు గతంలో నిర్వహించిన విశ్లేషణలు | |